# ఒకానొక జీవిత సందర్భం

**– ఎం.ఎస్. సూర్యనారాయణ**




ఇత్తడి పళ్ళెంలోకి కాటుక పడుతున్నట్టు...

దట్టంగా కమ్ముతున్న మేఘాలూ, అసందర్భంగా పట్టిన ముసురు, తెరిపిలేకుండా సన్నటి నీటి తుంపర.

డల్‌గా ఉన్న ఆ మధ్యాహ్నం వేళ... అకాల వర్షాన్ని కూడా లెక్కచెయ్యకుండా నేనూ, సుందరం ప్రయాణమయ్యాం. విపరీతమైన చలిగాలి వొణికిస్తున్నా, బయలుదేరిపోయాం. మెదడు మెయిన్ స్విచ్‌ని ఆఫ్ చేసేసి అసంకల్పితంగా బస్టాండుకి నడక మొదలెట్టాం.

మా ఊరికి ఓ ముప్పై కిలోమీటర్ల దూరంలో వున్న ఆ ఊళ్ళో జరిగే సాహిత్యసభలో పాల్గొనవలసిందిగా నాకూ, సుందరానికీ ఆహ్వానం అందింది.

"ఈ స్థితిలో అక్కడ ఏమైనా జరుగుతుందా?" అని సుందరం అనుమానం. జరుగుతుందనే మాకు అందిన వర్తమానం.

జరుగుతుందని చెప్పింది జరిగినా, జరక్కపోయినా... జరుగుతుందేమోనని జరిగే చోటుకి ప్రయాణమయ్యాం. అక్కడ మాబోటి పిచ్చాళ్ళు పదిమందైనా పోగైతేకానీ మేం చేసే ప్రయాణానికి అర్థంలేదు. అర్థంలేదని తెలిసినా, అనివార్యంగా... ఏదో కలలో లాగ బయలుదేరాం. ఆ ఊరికి వెళ్ళి వచ్చెయ్యడం అనే కార్యక్రమం వుల్లయ్యా... వేమవరం సామ్యంలాగ ఏర్పాటయిపోయింది. అసలు వుల్లయ్య అనేవాడు వేమవరం ఎందుకు వెళ్ళినట్టు? ఎందుకొచ్చినట్టు?

నేనూ, సుందరం మా పేర్లని తాత్కాలికంగా 'వుల్లయ్యలు'గా మార్చుకుని మరీ బయలుదేరాం! ఆస్థమా అవస్థని కూడా భరిస్తూ నేనూ, ఎటువంటి లెక్కా తేలకపోయినా సుందరమూ... వర్షంలో, చల్లో పోలోమని తయారయ్యాం!

నిజానికి సుందరం చాలా లెక్కల్లో మనిషి. తను మేథమేటిక్స్‌లో మాస్టర్! అతను మామూలుగా లెక్కల్నే కాదు – జీవితం లెక్కల్ని కూడా బహు సుందరంగా చేస్తాడు! నాకు తెలిసీ... సుందరం ఎప్పుడూ లెక్క తప్పలేదు. నాకయితే ఓ లెక్కా పాడూ దేనికీ వుండదు. చిన్నప్పట్నుంచీ లెక్కలంటే చచ్చేంత భయం నాకు! సుందరం నాకు ప్రాణస్నేహితుడు. పైగా లెక్కల మనిషి. అంచాత జనరల్‌గా అతను కట్టిన లెక్కల లాలూకు ఆన్సర్లనే ఫాలో అవుతూంటాను. సుందరంతో పదేళ్ళ దీర్ఘ పరిచయం నాది. ఎప్పట్నుంచో అతని లెక్కల్ని శ్రద్ధగా గమనిస్తున్నాను. ఇంతకీ అవాళ్టి ప్రయాణం లెక్క ఎంచేతో మొండికేసింది. కొన్ని సంగతులు తర్కానికీ, లెక్కలకీ అంతుచిక్కవు. సాహిత్యం పట్ల నాకూ, సుందరానికీ వున్న పిచ్చి ప్రేమ వల్ల... సరిపెట్టుకున్న లెక్కలాగ ఇద్దరం యాధృచ్ఛికంగా బయలుదేరాం.

రిమోట్ కంట్రోల్‌తో నడిచే బొమ్మల్లాగ... యాంత్రికంగా బస్టాండ్ చేరుకున్నాం. బస్సు బయలుదేరడానికి సిద్ధంగా వుంది. టిక్కెట్లు తీసుకుని కూర్చున్నాం. బస్సు మెల్లగా... ఎడ్లబండిలా కదుల్తోంది. బయట హోరుమని వర్షం. బస్సు కిటికీ అద్దాలు బిగించినా, సందుల్లోంచి వర్షపు తుంపర మా మీద పడుతోంది. చలి గుండెల్లోకి పాకుతోంది. ఆస్థమా... తన ఉనికిని – నా మీద ప్రకటిస్తోంది. చొక్కా జేబు తడిమాను. లోపల రెండు డెరిఫిలిన్, రిటార్డ్ టాబ్లెట్లు గరుకుగా తగిలాయి. ఊగుతూ... తూగుతూ నడుస్తూన్న బస్సు మధ్య మధ్య కీచుమంటో ఆగుతోంది. 'ఓల్డేన్' అంటూ అరుస్తున్నాడు కండెక్టరు. 'ఓవ్!' అన్నట్టు వినిపించింది మా ఇద్దరికీ! ఎవరో ఇద్దరు దిగారు. 'రైట్' అన్నాడు కండెక్టరు – 'ఎహేయ్!' అన్నట్టు. బండి భారంగా కదుల్తోంది. వర్షం అంతకంతకూ పెద్దదవుతోంది. చలిగాలి ముదురుతోంది.

"సూరిబాబూ! మనకసలు బుద్ధుందా?" అన్నాడు సుందరం చికాగ్గా.

"ఇల్లూ వాకిలీ పట్టకుండా ఏవిటీ ప్రయాణం? ఈ ఎడ్లబండిలాంటి బస్సు ఖాళీగా ఆ ఊరెళ్ళడం ఎంతైనా సబబుగా వుంది కదూ? ఈ బండిని తోలే డ్రైవరూ, తోలించే కండక్టరూ మనకన్నా బుద్ధిమంతులు." సుందరం అసహనంగా తన సీట్లో అటూ, ఇటూ కదుల్తూ కామెంట్ చేశాడు. బహుశా, తనని వంచించిన ప్రయాణం లెక్క మీద కసి కాబోలు.

ఏం జవాబు చెప్పాలో తెలీక, మౌనంగా వుండిపోయాను. పలభై నిమిషాల్లో

చేరాల్సిన గమ్యం, గంట ఆలస్యంగా చేరింది బండి. చేరాల్సిన ఊరు చేరినా, వెళ్ళాల్సిన సమావేశానికి వెళ్ళడానికి వర్షం అడ్డుపడుతోంది. ముప్పై కిలోమీటర్లు చేరగలిగాం. కానీ మూడు ఫర్లాంగుల అవతల వున్న వేదికకి చేరు కోవడానికి సంకోచిస్తున్నాం. సుందరం చేతిలో గొడుగు వున్నప్పటికీ... ఆ వర్షపు నీళ్ళల్లో... ఈదుకుంటూ వెళ్ళడం మాకు సుతరామూ ఇష్టంలేకపోయింది.

"మనం ఇదే బస్సులో తిరిగి వెళ్ళిపోవడం మంచిది" అన్నాడు సుందరం బస్సు దిగుతూనే. మేం ప్రయాణం చేసివచ్చిన ఎర్రబండి ఒంటరిగా కాంప్లెక్స్ వెనకాతల వున్న షెడ్‌లోకి వెళ్ళిపోయింది. మరొక గంటదాకా అది బయలు దేరదు. మేమిద్దరం జనం లేని ఖాళీ కాంప్లెక్స్‌లో ఖాళీగా... ఒకానొక జీవిత సందర్భంలో మిగిలిన ప్రయాణీకులమయ్యాం.

అటూ, ఇటూ పచార్లు చేస్తూ నేనూ, సుందరం మెల్లగా కబుర్లలో పడ్డాం.

"జీవితాన్ని నిర్లక్ష్యం చెయ్యకూడదు సూరిబాబూ! నిజానికి జీవితం సవ్యంగా ఏర్పడ్డాకే కవిత్వం! అందుకే నీకు నేను కేలుక్యులేటెడ్‌గా కనబడతాను. పరి స్థితుల్ని లెక్కచెయ్యకుండా అసందర్భంగా ప్రయాణం చేశాం, వచ్చిన అన్సరు ఏమిటీ? ఇంకొక్కసారి ఆలోచించి వుంటే ఎంత హాయిగా ఇంట్లో కూర్చుని కబుర్లు చెప్పకుంటూ వుండేవాళ్ళం!" అన్నాడు సుందరం సీరియస్‌గా.

"నిజమే సుందరం, జీవితాన్ని నిర్లక్ష్యం చెయ్యకూడదు. కానీ అన్ని లెక్కలూ నీకు లొంగాలని ఎక్కడా లేదు" అన్నాను నేను కూడా సీరియస్‌గానే.

"మనకి ఇష్టం వున్నా లేకపోయినా బతకడం కోసం ఏదో ఒక పని చేసి తీరతాం! కానీ, వ్యక్తిత్వం సంతరించుకోవడం కోసం కవిత్వాన్ని మార్గంగా ఎంచుకున్నప్పుడు... జీవితం కవిత్వాన్ని డామినేట్ చెయ్యదు!" అన్నాను కొన సాగింపుగా.

సుందరం మౌనంగా వుండిపోయాడు. లెక్కల మనిషి కదా! సరైన సమా ధానం కోసం ఒక లెక్కగా మాటల్ని పకడ్బందీగా పేర్చుతూ వుండివుంటాడు లోపల!

ఇద్దరం పచార్లు చేస్తూండగా వున్నట్టుండి మా ఇద్దర్నీ ఓ దృశ్యం ఆకర్షిం చింది. మా ఎదురుగా ఓ అస్థిపంజరం లాంటి చెట్టు నిలబడి వుంది. ఒక్కటంటే ఒక్క ఆకు కూడా లేకుండా... నగ్నశిల్పంలా నిలుచుందా చెట్టు. వర్షపు నీటిలో తడిసి అది పాలిష్డ్‌గా... మెరుస్తోంది.

"చూశావా! ఆ చెట్టెంత న్యూడ్‌గా వుందో! వొళ్ళు జలదరిస్తోంది! ఈ చెట్టు వొంటి మీద నాలుగు పచ్చటి ఆకులు వుంటే ఎంత బాగుణ్ణు!" అన్నాడు సుందరం.

"న్యూడ్‌గా ఉన్నా, ఇలా వుంటేనే బాగుందనిపిస్తోంది నాకు" అన్నాను.

"కాదు కాదు! చూశావా, ఆ వెనకాలున్న పచ్చటి చెట్టునీ?" అన్నాడు సుందరం ఓ చెట్టుని నాకు చూపెడుతూ.

ఒక పచ్చని చెట్టు... సరిగ్గా మోడుగా వున్న చెట్టుకి కొంచెం వెనకగా వుందది! వర్షపు నీరులో తడిసి మరింత పచ్చగా కళకళలాడిపోతోందది!

"ఖచ్చితమైన సారాన్ని పీల్చుకున్న చెట్టది! ఎంత జీవకళతో వుందో చూశావా?" అన్నాడు సుందరం.

"ఈ నగ్నవృక్షం ఇలాగే వుండాలి. ఆ పచ్చటి చెట్టూ అట్లాగే వుండాలి సుందరం! రెండింటినీ పక్క పక్కగా చూడగలగాలి! అదే ధర్మం!" అన్నాను ఆయాసంగా. జేబులోంచి ఒక డెరిఫిలిన్ రిటార్డ్ తీసి, వాటర్ టాంక్ దగ్గరకి నడిచాను.

సుందరం ఏదో అనబోయి ఆగిపోయాడు.

అంతలో గంట క్రితం మమ్మల్ని అక్కడికి చేర్చిన ఎర్రబండి హారన్ మోగింది, తిరిగి బయలుదేరబోతున్న సూచనగా. టాబ్లెట్ వేసుకుని మంచినీళ్ళు తాగాను. ఇద్దరం బస్సుకేసి నడిచాం.

బస్సులో ఇద్దరం మౌనంగా ఒక సీట్లోనే పక్కపక్కగా కూర్చున్నాం – అచ్చం ఆ చెట్లలాగే!

— ప్రియ కవిమిత్రులు శ్రీ కొప్పర్తికి...ఆప్యాయంగా —

"అనుక్షణం దీపావళి సంబరాలు ఆడంబరంగా అందరూ జరుపుకోవాలనే శుభాకాంక్షలతో"

పవిత్రభవ!

ఆధ్యాత్మిక రంగమున భ్రాంతులను తొలగించి క్రాంతి ద్వారా విశ్వకళ్యాణము గావించు టకై, దివ్య అలౌకిక ప్రేమద్వారా సత్య గీతాజ్ఞాన సందేశం ఇచ్చుటకై ఆ సర్వే శ్వరుడు, పరమపిత శివపరమాత్మ ప్రజాపిత బ్రహ్మ ద్వారా ఈశ్వరీయ విశ్వవిద్యాలయము స్థాపనచేసి నేడు దిగజారుతున్న నైతిక ప్రమా ణములను పెంచి, మూఢ ఆచారములు, అంధ విశ్వాసములు తొలగించి సత్యజ్ఞానము ద్వారా మానవులను దివ్యమొనర్చే కర్తవ్యము చేయుచున్నారు. జాతి, మత, కుల, వర్గ, వర్ణ, లింగ, వయోభేదములకు ప్రాధాన్యం లేక సర్వమానవులు నిరాకారుడు, సర్వో న్నతుడు అయిన పరమాత్మ సంతానంగా సహజ రాజయోగ శిక్షణ ద్వారా మానవుల మానసిక పరివర్తన ద్వారా వారు ఆత్మోన్న తికి, ఈ భువిలో అతి త్వరలో రాబోతున్న కృతయుగ ఆది సనాతన దేవీదేవతా ధర్మ




స్థాపన కర్తవ్యము ఆ సర్వేశ్వరుడు ఈ సంస్థ ద్వారా చేయు చున్నారు. పాలలో పంచదార కలిపి ఇచ్చినపుడు మీ కండ్లకు కనిపించునది పాలుమాత్రమే. కాని ఆ పాలు త్రాగినపుడు పంచదార యొక్క తీపి అనుభవం అవుతుంది. అదేవిధంగా తెల్లనివన్నీ పాలు కాదు. భగవంతుని గురించి అనుభవాత్మకముగా తెలుసుకోవాలి. ఆ అనుభవములోనే అమృతమున్నది. దీనిని పరిశీ లించి సత్యము గ్రహించండి. "ఆత్మానుభూతి

రాజయోగీభవ!

ద్వారా ఈశ్వరానుభూతి" పొందుచూ జీవితాన్ని నిత్య దీపావళిగా మార్చుకోవాలంటే ఈ రాజయోగ సాధన చాలా అవసరం అందరూ భగవంతులే అనుకొని కావాలని ప్రయత్నించేస్తే దారి తప్పిన ప్రయాణికుల్లా గమ్యం చేరలేరు. మా సంస్థ ద్వారా మీరు ఈశ్వరానుభూతి పొంది అమరులు కండి. 'నహి జ్ఞానేన సదృశం' జ్ఞానం లేనిదే ఏమీ చూడలేము.

పరమాత్ముని దివ్యనామము త్రిమూర్తి శివుడు. దివ్యస్వరూపము, నిరాకార జ్యోతి ర్బిందు స్వరూపము, జ్ఞాన, ప్రేమ, ఆనంద సాగరుడు, పతిత పావనుడు, గీతాజ్ఞానదాత, ముక్తి– జీవన్ముక్తి ప్రదాత అయిన ఆ సదాశి వుని నుండి మీ దైవీ వారసత్వమును పొంది ప్రతి రోజూ నిత్య నూతన దీపావళి జరు పుకోవడానికి మీరు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పట్టణాలలో వున్న మా ఈశ్వరీయ సేవా కేంద్రాలను దర్శించండి.

• ఈ విశిష్ట సంస్థతో సంబంధముంచుకొని ప్రయోజనము పొందుటకు అందరికీ ఇదే ఈశ్వరీయ శుభ ఆహ్వానము •

ఈశ్వరీయ సేవలో

"బ్రహ్మకుమారీస్" శివదర్శిని ఆర్.టి.సి. కాంప్లెక్స్ వద్ద, తాడేపల్లిగూడెం–534 101